

# విధి నిర్ణయం

ఎ. అనంతలక్ష్మి

ఆరుబయట కుర్చీల్లో కూర్చుని రామనాథం విశ్వనాథం మాట్లాడుకొంటున్నారు.

"బావగారూ! మా అబ్బాయి మధు చాలా గట్టివాడు లెండి, తెలివైనవాడు. నా కొకళ్ళమాట నమ్మడు. విని మోసపోడు. మా వంశంలో ఇటువంటివాళ్ళు లేరని మా అమ్మ చెప్తుండేది. నిజంగాగూడా వాడు అంతేనుమా" అని విశ్వనాథం రామనాథంతో అన్నాడు.

"ఐతే ఒకరి కొకరు బాగానే జతపడ్డారు. మా ఉమకూడా మీ మధులాగానే ఒకళ్ళ మాట తేలిగ్గా నమ్మదు. విని మోసపోదు. ఒకసారి ఏమైందనుకొన్నారు బావగారు, ఉమ కాలేజికి ఒక నడివయస్సావిడ వచ్చింది. చేతిలో చంటిపిల్ల ఉన్నది. ఆమె అందరి తోను 'బాబూ ఇవాళ్టికి నేను 18 రోజుల బాలింతరాలిని. ఏమైనా సాయం చెయ్యండయ్యా' అని స్టూడెంట్స్ అందరిదగ్గరా డబ్బు వసూలు చేసుకుంది. చివరికి మా అమ్మాయివాళ్ళ క్లాసులోకివచ్చి అడిగిందట. మా అమ్మాయి ఆ అమ్మాయినిచూసి ఏమను కొందోగాని ఆమె జుట్టుపుచ్చుకు లాగింది. క్రాఫ్ మీద పెట్టుకొన్న విగ్గు కాస్తా ఊడొచ్చింది. తర్వాత ఆ కాలేజీవాళ్ళు ఆ అమ్మాయికి బడితపూజచేసి ఉమను ఘనంగా సన్మానించారు." అన్నాడు రామనాథం. ఆమాటా ఈమాటా చెప్పుకొన్న తరువాత రామనాథం పనుందని వెళ్ళిపోయాడు.

* * *

"అమ్మగారూ".

"అమ్మగారూ, తలుపు తియ్యండమ్మా!"

"ఎవరూ?" వంటింట్లో పనిచేసుకొంటున్న ఉమ అక్కడ్నించి లేవకుండానే అడిగింది.

"నేనే, రామయ్యను."

ఉమ తలుపుతీసి, "అయ్యగారు ఎప్పుడు వస్తానని చెప్పా"రని అడిగింది.

"సాయంత్రమో రేపు ఉదయమో వస్తానని చెప్పారండి. నేను ఇంటికి వెళ్తున్నానమ్మగారూ, తలుపు జాగ్రత్తగా వేసుకోండి" అని రామయ్య వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినతరువాత ఉమ తలుపుగడియ వేయకుండా దగ్గరగావేసి వంటగదిలోకి తిరిగివెళ్ళింది.

ఉమ భోజనము చేస్తోంది. ఇంతలో బెడ్ రూములోనుంచి రేడియోలో పాట శ్రావ్యంగా వినిపిస్తోంది. ఉమ ఆశ్చర్యపోయింది. ఇంట్లో ఎవరూలేరు రేడియో ఎవరు పెట్టారబ్బా, అనుకుంటూ తొందరగా చేయికడుక్కొని హాలులోకి వచ్చింది. హాల్లో ఎవరూ లేరనుకుంటూ బెడ్ రూమ్‌లోకి చూసింది. రేడియో టేబుల్ ముందున్న కుర్చీలో పాతికేళ్ళ యువకుడు కూర్చుని దువ్వెనతో తల దువ్వుకొంటున్నాడు. ఉమను చూడగానే ఆ అబ్బాయి "పిన్నీ అందరూ కులాసాగా ఉన్నారా! బాబాయి ఏడి?" అని అడిగాడు.

ఆ అబ్బాయిని ఉమ ఎప్పుడూ చూడలేదు. బహుశా తన భర్తకుదగ్గర బంధువు అయి ఉంటాడు. లేకపోతే అంత చనువుగా తనను పిన్నీ అని ఎందుకు పిలుస్తాడు అని అనుకొని "మంచినీళ్ళు కావాలా? ఇంటివద్ద అంతా కులాసాయేనా అని" ఎదురు ప్రశ్న వేసింది.

"అక్కర్లేదు పిన్నీ. ఇప్పుడే భోజనముచేసి వచ్చానండి. ఏమీ అక్కర్లేదు" అని కుర్చీలోంచి లేచాడు.

"మీ బాబాయి ఊళ్ళో లేరు. సాయంత్రానికి వస్తారు. కూచోండి" అని అక్కడ నుంచి తనరూమ్‌లోకి వెళ్ళింది. కుర్చీలో కూర్చుని పెళ్ళిలోకూడ చూసిన గుర్తులేదు ఎవరై ఉంటారబ్బా అని ఆలోచిస్తూ కూచుంది. గోడ గడియారం రెండుగంటలు కొట్టేటప్పటికి ఉలిక్కిపడి ఈలోకానికి వచ్చింది. వెంటనే లేచి కాఫీకి కుంపటి అంటించి నీళ్ళుపెట్టి సావిట్లోకి వెళ్ళింది. హాల్లో ఎవరూ లేరు. బెడ్ రూములోకి చూసింది. అక్కడా అతను లేడు. ఏమైనాడా [illegible] అనుకుంటూ





టేబుల్ దగ్గరకు వెళ్ళి చూసింది. ఆమె చూపుల్లో భయం కనిపించింది. ప్రొద్దున్న నీళ్ళు పోసుకుంటూ టేబుల్ మీద రిస్ట్ వాచీ పెట్టి వెళ్ళినట్లు గుర్తుంది. ఏమైంది వాచీ అనుకుంటూ టేబుల్ క్లాత్ క్రింద, టేబుల్ క్రిందా, గదంతా వెతికి చూసింది. ఆ వాచీ పెళ్ళిలో భర్త మధు ముచ్చటగా బహుమతి ఇచ్చినది. ఆ వాచీనిగురించి భర్త అడిగితే ఏమని జవాబు చెప్పాలి! ఇంకేమైనయినా పోయా యేమో నని పెట్టితీసి చూసుకుంది. అందులో నెక్లేస్, ఉంగరం, నెకిల్ చెయిన్ రెండుపేటల గొలుసు కనిపించ లేదు. చూస్తే ఆ అబ్బాయిలేడు. ఇది ఆ అబ్బాయి పనే అనుకుంటూ వీధి అరుగు మీద గదిలోకి చూసింది. అప్పటి ఆయన సైకిలుకూడ కనుపించలేదు. దుఃఖ మొస్తుంటూ వచ్చి దయ్యామై పోయినాడా ఏమీ అను కుంది. భర్తవస్తే అంత అజాగ్రత్తేమని తిట్టి పోస్తాడు అనుకుని భయపడి గబగబా తలుపు లన్నీ వేసి తాళంవేసి వీధి తలుపుకు కూడ తాళంపెట్టి పక్కింటి అమ్మాయి నీరజకు తాళంచెవి ఇచ్చి ఆయనవస్తే వారికిమ్మని చెప్పి ఆ ఊళ్ళోనే వున్నవాళ్ళ అమ్మగారింటికి వెళ్ళింది.

ఆ సాయంత్రం మధువచ్చి తలుపుకు తాళం ఉండటంచూసి ఉష ఎక్కడకు వెళ్ళిందా అని ఆలోచిస్తూ అరుగుమీద నుంచున్నాడు. ఇంతలో, "నీరజా! బాబాయి వచ్చినట్లున్నాడు ఆ తాళం చెవి ఇచ్చిరా అమ్మా!" అని పక్కింటి వదిన గారు అంటున్న మాటలు వినిపించాయి. వెంటనే నీరజ, "బాబాయీ, తాళం చెవి ఇదిగో" అని ఇచ్చేసి మధు పిలుస్తున్నా పలకకుండా ఆడుకోటానికి పోయింది. తాళంతీసి హాల్లో టేబుల్ మీద పెట్టి బాత్ రూమ్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కొని తువ్వాలుతో తుడుచుకొని పడక కుర్చీలో కూర్చుని ఆ వారం వారపత్రిక తీసి చాల శ్రద్ధగా కథ చదువు తున్నాడో లేదో ఇంతలో "పిన్నీ తలుపు తియ్యి" అనే కేక వినిపించింది. నెమ్మదిగా కుర్చీలోంచి లేచి తలుపుతీశాడు మధు.

"మీరు మా బాబాయిగా అనుకొంటున్నాను. ఉషపిన్ని మా అమ్మకు చెల్లెలు. నా పేరు ప్రభాకర్. ఉస్మానియా యూనివర్శిటీలో బి.ఎ. ఫైనలియర్ చదువుతున్నాను. మీ పెళ్ళికి రాలేదు. అప్పుడు మాకు పరీక్షలు. అందువలన రాలే"దని. వచ్చినఅతను తనను తాను పరిచయం చేసుకొన్నాడు. అంతవరకు ఆశ్చర్యంలో మునిగిన మధు "అలాగా" అంటూ లోపలికి తీసుకు వెళ్ళి కూర్చోబెట్టి మంచి నీళ్ళు కావాలా, అని అడిగి కుశల ప్రశ్నలు వేశాడు. ప్రభాకర్ అతని ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పి "పిన్ని ఊళ్ళో లేదా?" అని అడిగి మంచినీళ్ళు కావాలన్నాడు. మధు మంచినీళ్ళు తీసుకురావటానికి వంటఇంట్లోకి వెళ్ళి చూసుకోకుండా మంచి నీళ్ళ కూజాను తన్నాడు.

వచ్చినట్టు ఆ శాలా ను తీసి ఒక పక్కన పెట్టి గ్లాసుతీసుకొని దొడ్లో కొళాయి దగ్గరకు వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి ప్రభాకర్ కిచ్చాడు.

అత నీళ్లోతల తడిరిరాచూడాలన్న మిడు మీద బెడ్ రూంలోకి వెళ్ళి అక్కడివని చూసుకొని హాల్లోకి వచ్చి మధు ఇచ్చిన మంచినీళ్ళు తాగాడు. మధుతో కొంచం సేపు మాట్లాడి, "బాబాయ్, నాకు బజా

# విధి నిర్ణయం

౩౦

రులో పనుంది. అట్నుంచి అటే ఇంటికి వెడతాను. భోజనం చేసెయ్యండి. మళ్ళీ లేపాస్తాను" అన్నాడు.

"ఇవాళ్టికి ఉండండి. సరదాగా భోజనం కలిసి చేద్దాము. నేనూ ఒక్కడినే ఉన్నాను. ఉండండి," అంటూ మధు బ్రతిమాలాడు. కాని ప్రభాకర్ వినకుండా, "లేపాస్తాను బాబాయ్. రేపు పిన్ని కూడా వస్తుంది గదూ. సరదాగా కబుర్లు చెప్పుకో వచ్చు. నీవుకూడా రా బాబాయ్ బజారు వెళ్దాం. అట్నుంచి అటు సినిమాకి వెడదాం రా," అని బలవంతంచేశాడు. కాని మధుకు మటుకు ఇంట్లోంచి కదలాలని లేదు. అందువలన, "నేను ఇప్పుడు రాను. నీవు రు వెళ్ళండం"టూ ప్రభాకర్‌ని సాగనంపటానికి వీధి గేట్ దాకావచ్చి అతన్ని పంపించాడు. ఏ దేవదురా బాబూ! ఉరుములావచ్చి మెరుపులా మాయమైనాడు అనుకుంటూ ఇందాకా విడిచిపెట్టిన వార పత్రిక తీసి చదవసాగాడు.


ఒకగంట చదివేసరికి విసుగుపుట్టి టైమెంతైంది అని అలారం టైంపీస్ కేసిచూశాడు. అక్కడ అలారం టైంపీస్ కనిపించలేదు. అదక్కడ కనిపించక పోయేసరికి గోడ గడియారంవంక చూశాడు. అది మధ్యాహ్నం 2 గం॥ల దగ్గర ఆగిపోయింది. టైము సుమారు 6 గం॥ లవుతుందనుకొంటూ ఆ ప్రభాకర్‌ని పట్టుకుందామని గబగబా బట్టలు వేసుకొని వీధి తలుపు తాళంవేసి బయల్దేరాడు. ఆసమయంలో తనకొక సైకిల్ ఉందని కూడా మర్చిపోయి కాలినడకనే బయల్దేరాడు.

ఊరు చిన్నదే కావటమువలన ఊరంతా తిరిగి 7 గం॥లు అయ్యేసరికి ప్రభాకర్ సినిమాహాల్ దగ్గర ఉన్నాడేమోనని మధు అక్కడికి చేరుకొన్నాడు. ఆ ఊరుకు అదొక్కటే సినిమాహాలు. అందువలన ఆ హాలును చుట్టూ తిరిగి అటూ ఇటూ ఉన్న షాపులు, అన్నిటినీ చూసుకుంటూ సినిమాహాలుకు వెళ్ళాడు. అతని ప్రయత్నమంతా నిష్ఫలమైనది. సరే, వచ్చినవాణ్ణి ఇందాకా వచ్చానుకదా అనుకొని టిక్కట్ కొని హాల్లోకి వెళ్ళి కూచున్నాడు. ఇంకా ఆట మొదలు పెట్టలేదు. అందువలన ఆహాలంతా ఒకసారి తిలకించాడు. ఎక్కువజనము రాలేదు. రూపాయి టిక్కట్‌లో తను కాక మరిముగ్గురున్నారు. అతని దృష్టి పరధ్యానంగాఉండి అలోచిస్తూ కూర్చున్న ఒకస్త్రీ మీదపడింది. ఆమెవరోకాదు, తన భార్య ఉష. మధు ఉషను చూడగానే షాక్ తిన్నట్టయి "ఉషా!" అని పిలిచాడు. ఆ పిలుపు ఆమెకు వినిపించలేదు. ఈసారి "ఉషా" అని కొంచంగట్టిగా కేకేశాడు. ఆకేకతో ఉష ఉలిక్కిపడి కేకవేసిం దెవరా అని నలుప్రక్కలా చూచింది, చివరికి ఆమె చూపు మధుమీద పడింది. తనభర్తను చూడగానే తేచినుంచుంది. తన ఎడంచెయ్యిని చూసుకుం దొకసారి. ఆచెయ్యి తనను వెక్కిరిస్తున్నట్టు కనబడ్డది. వెంటనే ఆచేతిని


PAKCO పాక్తో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన పరుగు
* గట్టిమైన నిర్మాణము
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయుట
* వాక్యూమ్ ఆయిల్, ఇంజక్షన్ పరికరములు




మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :

Grams : "LAMP" K. S. SHIVJI & CO., (Estd. 1903)

Phone : 3617 పోస్టు బాక్స్ నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1





సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, మధుమేహనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహానికి నివారణ మార్గము, తెలుసుకొనుడు.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు


5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.



# ఆల్‌కీస్

కడుపులో కలిగే వాయువులను, అజీర్ణమును, కడుపు నొప్పులను శీఘ్రముగా నివారించ జేయుటకు ఆల్‌కీస్

15 నయా పైసలు మాత్రమే




GENERAL PHARMACEUTICALS PRIVATE LIMITED
Liberty Building, New Marine Lines, Bombay 1

AAP/GP 3

వెనుకవైపున పెట్టుకుని నీరసంగా భర్త దగ్గరకు వచ్చింది.

"ఉషా!"

"ఏమండి?"

"ఇప్పుడు టైమెంతైంది?"

"మీ వాచ్ ఉందిగదండి. చూసుకోండని" భయపడ్తూ మెల్లగా జవాబు చెప్పింది.

"పోయింది."

"ఎలాపోయింది?"

"తర్వాత చెప్తాగాని ముందు సినిమా చూడు."


సినిమా అయిపోయింది. ఉషా మధులు ఇంటికి బయల్దేరారు. దారిలో మధు అన్నాడు:

"ఉషా. మీ బంధువులలో ఎంతదొంగ లున్నారో తెలుసా, సాయంత్రం మీ అక్కయ్యకొడుకు నంటూ ఒకతను వచ్చాడు. మీ మట్టానికి సరియైన మర్యాద చెయ్యకపోతే నువ్వేమైనా అనుకుంటావని మంచినీళ్లు తీసుకొచ్చిద్దామని లోపలికివెళ్లి నీళ్లు తీసుకొచ్చేసరికి అలారం టైంపీస్, మనిద్దరి రిస్టువాచీలు, ఇంకా ఏమిటో తీసుకు పోయాడు. అయినా మీవాళ్ళకు అంత దొంగబుద్ధేమిటి?" అంటూ ఉషా వాళ్ళ బంధువుల నందరిని తీవ్రంగా విమర్శించాడు.

ఆ విమర్శలతో ఉషకు చాలాకోపము వచ్చింది. "ఆ దొంగబుద్ధి మీ వాళ్ళకే, మా వాళ్ళకెవరికీ లేదు. మనము ఈ ఊరు వచ్చిన తరువాత మా వాళ్ళెవరూ రాలేదు. ఆబుద్ధి మీవాళ్ళకే. అసలు మా అక్కయ్యకు కొడుకులులేరు. ఉన్నది ఒక్కతే కూతురు. ఆసంగతి మీకూ తెలుసుగదా! ఎట్లానమ్మారు? ఉదయం మీరెళ్లంగానే మీ అన్నయ్య కొడుకు నంటూ ఒక అబ్బాయి వచ్చాడు. పేరు సుధాకర్ట. నేను వంటింట్లో ఉండగా స్వతంత్రంగా వచ్చి రేడియోపెట్టాడు. నేను భోజనంచేసి గదిలోకి వెళ్లి పడుకున్నాను. 2 గం॥ అయిన తరువాత కాఫీ పెడదామని లేచి నీళ్ళు పెట్టి సావిట్లోకి వచ్చేసరికి అతను లేడు. బెడ్ రూంలోకి వెళ్ళిచూస్తే నా వాచీ టేబుల్ మీద ఉన్నది కనిపించలేదు! ఒక గొలుసు, ఉంగరము, మీ సైకిల్ లేవు. మీరింట్లో లేరని మా నాన్నగారి దగ్గరకు వెళ్లి ఊరంతా వెతికించాను. అయినా అంత దొంగబుద్ధేమిటండి? పైగా మీ అన్నయ్య కొడుకట్నాడు. తను ఆంధ్రా యూనివర్సిటీలో లెక్చరర్ గా పనిచేస్తున్నాట్ట. అంత లెక్చరర్కి దొంగబుద్ధేమిటి" అంటూ గట్టిగా ఊపిరి పీల్చుకుంది.

ఆమె చెప్పుతున్నంతసేపూ మధు శ్రద్ధగా విన్నాడు. చివరిదాకా విన్నతరువాత నవ్వు ఆపుకోలేక పోయాడు.

"మరి నువ్వెట్లా నమ్మావు ఉషా? మా అన్నయ్యకు అసలు పిల్లలు లేరని తెలుసుగదా! మా కజిన్ బ్రదర్స్ కుకూడా అంత పెద్ద పిల్లలు లేరు. అందరూ 12 ఏళ్ళలోపువాళ్లే" న్నాడు మధు నవ్వుతూ.




"ఆ సందు చివరిలోంచి వెళ్ళగలనా?"

చిత్రకారుడు : శ్రీ నేతులూరి లక్ష్మయ్య (నరసరావుపేట)

అంత విచారంలోవున్నా గట్టిగా నవ్వుకుంటూ వీధితలుపు తాళంతీసుకొని లోపలికి వెళ్ళారు ఇద్దరూ.

* * *

రామనాథం, విశ్వనాథంగారలు ఆరుబయట పడకకుర్చీల్లో పడుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

విశ్వనాథం అన్నాడు "చూశారా బావగారూ, మీ అమ్మాయి తెలివి-మాఅబ్బాయి తెలివి ఎట్లా తగులడాయో. ఇంతేనండి బావగారూ, ఈకాలం పిల్లలంతే. అంతా పైన పటారం లోన లొటారం. అంతెందుకూ ఉషా మధులు ఎంత తెలివైనవాళ్ళనుకొన్నామో ఆసమయంలో అంత తెలివి తక్కువవాళ్ళయ్యారు. అయినా వాళ్ళదేముందిలెండి. వాళ్లగీత అట్లావుంది. ఆ సమయంలో మనమైనా అట్లా చేసేవాళ్లమే. ఆ! మర్చిపోయాను. మా స్నేహితుడు ఒకాయన "టీపార్టీ"కి పిలిచాడు. మళ్ళా రాత్రి 8 గం॥ కల్లా వచ్చేస్తాను" అంటూ వెళ్ళిపోయాడు. ఆకుర్చీలోనే రామనాథం భోజనానికి పిలుపొచ్చేదాకా అటాగే కూర్చున్నాడు.

* * *

ఆ వారంలోనే ఉష పుట్టినరోజవటంతో మధును "ఏమండీ! నాపుట్టినరోజు వెల్లుండి. మా ఇంటివద్ద మా నాన్నగారు ప్రతిపుట్టిన రోజూ నా పండగ చేసేవారు. ఈ సంవత్సరం కూడా పుట్టినరోజు చేసుకుందామనివుంది. ఏమంటారు" అని అడిగింది

ఇంకా వివాహమై సంవత్సరం కూడా పూర్తికాలేదు. అందులో ప్రేమించి పెళ్ళి చేసుకొన్న సతీమణి కోరిక. పైగా వాళ్ళ తల్లిదండ్రులకు ఒక్కతే కూతురు. చాలా గారాబంగా పెరిగింది. అందువలన "సరే! గ్రాండ్ గా చేదాంగాని నీ స్నేహితులు అందరినీ పిలుచుకో. ఆరోజు స్పెషల్ గా "వెజిటబుల్ పలావ్" మాత్రం ఉండాలి తెలుసా. జాగ్రత్త" అన్నాడు.

"అయితే నాకు ప్రెజెంట్ ఏమిస్తారు?"

"నీ వడిగింది ఇస్తా. ఏమైనావరే కోరుకో. నా వాగ్దానము తప్పకుండా నెరవేర్చుకొంటాను."

"నాకేమీ వద్దుగాని, మా నాన్నగార్ని కూడా ఇక్కడకు రమ్మనండి. అంతేచాలు" అంది.

అనుకొన్న సమయానికి అన్ని ప్రయత్నాలు పూర్తిఅయినాయి. ఉష స్నేహితురాండ్రంతా వచ్చేశారు. కాని వియ్యంకులు ఇద్దరూ రాలేదు. కొంచెం ఆలస్యంగానే విశ్వనాథం, రామనాథము, ఒక అపరిచిత వ్యక్తి టాక్సీదిగారు. మధు ఎదురువెళ్ళి ముగ్గురినీ లోనికి ఆహ్వానించి సోఫాలో కూర్చోబెట్టి "ఉషా! నాన్నగారు వచ్చారు. ఇలారా!" అని పిలిచాడు. ఉష గబ గబా బయటకు వచ్చింది. అక్కడున్న పెద్దల ఆశీర్వాదము లందుకొన్నది. ఎక్కడో చూసినట్లుంది, ఎవరబ్బా ఈయన అనుకొంటూ తండ్రివైపు చూసింది. తరువాత భర్తవైపు చూసింది. అతనుకూడా అదేభావంతో ఉష వైపు చూశాడు. విశ్వనాథం "ఈయన మనకు దూరపుబంధువు. రామనాథంగారికి దగ్గర బంధువు. కాని వాళ్ళకు వీళ్ళకు ఎప్పుడూ రాకపోకలు లేవు. అందువలన

ఉషనుకూడా ఈయన తెలీదనుకొంటాను. పేరు సుధాకర్. పాలిటెక్నిక్‌లో లెక్చరర్” అంటూ మధుకు ఉషను పరిచయంచేశాడు. ఉషా మధులు ఒకరి ముఖము ఒకరు చూసుకొన్నారు. కాని ఆ చూపులోని అర్థము ఆ ఇద్దరికీ తెలియలేదు.

ఇంతలో మధుతండ్రి “మధూ! ఇతనితో నీకేమైనా పరిచయం ఉందా బాబూ” అని అడిగేసరికి ఉలిక్కిపడి “ఇప్పే లేదు” అని తమాయించుకొన్నాడు. కాని సుధాకర్ చిరునవ్వు నవ్వుతూ ఊరుకొన్నాడు.

“ఏమండీ బావగారూ! ఎందుకింత ఆలస్యము. లేవండి. అతిథులు మనకోసం ఎదురు చూస్తున్నారు!” అని విశ్వనాథంఅంటూండే “ఉషా! ఇక్కడేం చేస్తున్నావు మమ్మల్ని వదిలి. బాగానేవుంది నీమర్యాద!” అంటూ జమున, “తొందరగా రా ఉషా! మేమింకో పార్టీకి వెళ్ళాలి. చప్పున రా!” అంటూ జలజా వచ్చి ఉషను హాల్లోకి తీసుకు వెళ్ళారు. వాళ్ళ వెనకనే రామనాథం, విశ్వనాథం, మధు బయల్దేరారు.

టీ పార్టీ చాలా ఘనంగా జరిగింది. టీ పార్టీకి ఉన్న వాళ్ళంతా రాత్రి భోజనానికి కూడా ఉన్నారు. ఇల్లంతా పనిమనుషులతోను అతిథులతోను కిటకిటలాడుతూ చాలా సందడిగా ఉన్నది. ఆమె స్నేహితురాండ్రు తెచ్చినబహుమతులు అన్నీ ఉషకు ఇచ్చారు. తండ్రీ, మామగారూ తెచ్చినవికూడా ఉషకు ఇచ్చారు. అందరితోపాటు సుధాకర్ కూడా ఉషకు ఒక సూట్‌కేస్ ఇచ్చాడు. అది చాలా బరువుగా వుంది. భోజనాలు అయిన తరువాత అతిథులంతా వెళ్ళి

# విధి నిర్ణయం

పోయారు. సుధాకర్, విశ్వనాథం, రామనాథం ముగ్గురూ వీధి వరండాలో కుర్చీల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఉషా మధులు మాత్రము ఆ సూట్‌కేసులో ఏముందో అన్న ఆతురత కొద్దీ లోపలఉండి అది తెరిచారు. అందులో ఉన్న వస్తువులను చూచి ఉషా మధులు నిశ్చేష్టులైనారు. వారి దగ్గర పోయిన వస్తువులన్నీ అందులో ఉన్నాయి.

ఇదే సమయమని ఉష ధైర్యంగా, “మొన్న వచ్చింది ఆయనేనండీ” అని మెల్లిగా చెప్పింది. “నావద్దకు కూడా వచ్చిందీ ఈయనే ఉషా” అంటూ మధు ఉషను వీధి వరండాలోకి తీసుకువచ్చాడు. బయట ముగ్గురూ నవ్వుతూ మాట్లాడుకొంటున్నారు.

ఉషను చూడగానే రామనాథం “ఉషా, ఇకనుంచి అయినా జాగ్రత్తగా ఉండు. నీకెంతో చాలా తెలివిగా ప్రవర్తిస్తావని మీ మామగారితో గట్టిగా వాదించా” నన్నాడు.

“మధూ! నీవు అంతేరా! నీవు చాలా తెలివైన వాడవని, ఎవరిదగ్గరా మోసపోవని మీ మామగారితో గంటన్నర పోట్లాడి గ్లాసున్నర మంచినీళ్లు తాగాను” అన్నాడు నవ్వుతూ విశ్వనాథం.

ఉషా మధులు సిగ్గుతో నవ్వి ఊరుకున్నారు.


ఇంతలో జవాన్ చేతిలో ఉన్న కొత్త సైకిల్ వేసుకొని అక్కడికి వచ్చాడు. సుధాకర్ మధుతో “మధూ! మీ ఆవిడ పుట్టినరోజున మీకు నా కానుక సైకిల్. ఇదిగో తీసుకోండి” అని సైకిల్‌ను మధుకు అప్పగించాడు.

ఉష నవ్వుతూ, “బాగానే ఉన్నాయండీ మీ బహుమతులు. నేను ఇట్లాంటి వెక్కడా చూడలేదు” అన్నది. ఆ మాటలకు అందరు నవ్వారు. సుధాకర్ నవ్వి “ఆ! నాదేముందండీ. అంతా విధి నిర్ణయం. మధూ! నాకు ఆఫీసులో పనిఉంది. వెడతాను. బావాయ్ వెళ్ళొస్తా” నంటూ కారెక్కి వెళ్ళిపోతున్న సుధాకర్ వంక చూసి నవ్వుతూ ఉష “నాన్నగారూ, ఆయనెవరండీ? నేనెక్కడా చూడలేదు. చెప్పండి” అంటూ తండ్రిని ప్రశ్నించింది.

“ఉషా! ఆయనెవరో నీకు తెలీదామ్మా. నీకు వరసకు అన్నయ్య అవుతాడు. లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నాడు. కాకినాడనుంచి ఈ ఊరికి బదిలీ అయింది. పదిహేనురోజుల క్రిందట మనింటికి వచ్చాడు. మాటల సందర్భంలో “బావాయ్! ఉషయేదీ? తెలివైందేనా! ఏం చదువుతోం”దని అడిగాడు. నీగురించి చెప్తూ నీ తెలివి అల్లుడి తెలివిని రెండుగంటలసేపు ప్రశంసించి చెప్పాను. అతను మీకన్నా గట్టివాడు. మీకు బలే టోపీ వేశా”డంటూ రామనాథం గట్టిగా నవ్వాడు. అతని నవ్వుకు తక్కినవారందరూ “విధి నిర్ణయ” మంటూ శ్రుతికలిపి వరండా ఎగరగొట్టేశారు. ★


**నొప్పిని వెంటనే పోగొట్టుకోండి**

**స్లోన్స్ బామ్ వాడండి!**




• కీళ్ల నొప్పులు • నడుము నొప్పి • బెణుకులకు